క్లుప్తంగా

తిరుమలలో ఎమ్మెల్యేలు



స్వామివారిని దర్శించుకున్న మెదక్ ఎమ్మెల్యే రోహిత్



తిరుమలలో ఎమ్మెల్యే సునీతారెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. తిరుమలలో వైకుంఠ ద్వాదశి సందర్భంగా వైకుంఠ ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయన వెంట మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతో పాటు కుటుంబ సభ్యులు ఉన్నారు.

నర్సాపూర్: తిరుపతి వేంకటేశ్వరస్వామిని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శనివారం, ఆదివారం రెండు రోజులు తిరుమల్లో కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని సునీతారెడ్డి దర్శించుకున్నారు.

క్రిస్మస్ వేడుకలకు సిద్ధమైన చర్చిలు



కాళ్లకల్‌లో ముస్తాబైన బేతేల్ గాస్పల్ చర్చి

మనోహరాబాద్(తూప్రాన్): క్రిస్మస్ వేడుకల కోసం మండలంలోని పలు గ్రామాల్లో చర్చిలు ముస్తాబయ్యాయి. కాళ్లకల్ బేతేల్ గాస్పల్ చర్చిని విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించారు. ఫాదర్ మోజేస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ కోసం, భక్తులకు ఎలాంటి ఇక్కట్లు కాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. అలాగే మండల కేంద్రంలో సీఎస్ఐ చర్చ్‌ను సైతం ముస్తాబు చేశారు.

ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం



ఆలయ వార్షికోత్సవంలో భక్తులు

వెల్దుర్తి(తూప్రాన్): మండల పరిధిలోని మానేపల్లి పంచాయతీ రెడ్డిగూడెంలో ఆంజనేయ స్వామి ఆలయ పంచమ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ప్రతాప నారాయణశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూపరెడ్డి, సర్పంచ్ వెంకటలక్ష్మి, రెడ్డి సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరామర్శ



వీరప్పతో మాట్లాడుతున్న క్రాంతికిరణ్

టేక్మాల్(మెదక్): బీఆర్ఎస్ టేక్మాల్ మండల అధ్యక్షుడు భక్తుల వీరప్ప తండ్రి రిటైర్డ్ ఉపాధ్యాయుడు భక్తుల శివప్ప మృతి బాధాకరమని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. ఆదివారం టేక్మాల్‌లో శివప్ప పార్థివ దేహానికి పూల మాలాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీరప్పతో పాటు ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఘనంగా బండ్ల ఊరేగింపు

టేక్మాల్(మెదక్): మండలంలోని కాద్లూర్ మల్లికార్జున స్వామి ఉత్సవాలు సర్పంచ్ పోచ యాదయ్య ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం బండ్లను ఊరేగించారు. ఆలయ నిర్వాహకులు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఇందులో ఉపసర్పంచ్ జ్యోతి బన్సిలాల్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు. సోమవారం కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు ఆదివారం సర్పంచ్ యాదయ్య తెలిపారు.



బండ్ల ఊరేగింపులో నాయకులు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



తునికి నల్లపోచమ్మకు పూజలు చేస్తున్న భక్తులు

ఆలయాల్లో అమ్మవార్లకు పూజలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్లపోచమ్మదేవి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు శివప్ప, రాజేశ్ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు అమ్మవారికి బోనాలు తీసి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పలువురు భక్తులు వాహనాలకు పూజలు చేయించడంతో పాటు తలనీలాలు సమర్పించారు. ఆలయం వద్ద డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు ఆకట్టుకున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు వెంకట్‌రెడ్డి సిబ్బంది ఏర్పాటు చేశారు.

చాముండేశ్వరి అమ్మవారికి పూజలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): భక్తులు చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకొని, మొక్కులు సమర్పించుకున్నారని ఆలయ అర్చకులు తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అనంతరం భక్తులు అమ్మవారికి ప్రదక్షిణలు చేసి, ఒడిబియ్యం పోశారు.

నేడు కాళ్లకల్‌లో దత్త జయంతి వేడుకలు

మనోహరాబాద్(తూప్రాన్): మండల పరిధిలోని కాళ్లకల్‌లోని దత్తాత్రేయ దేవాలయంలో సోమవారం దత్త జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయాన్ని ప్రత్యేకంగా ముస్తాబు చేసి, భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. అలాగే అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు వారం రోజులుగా ఆలయం వద్ద భక్తులు దత్త పారాయణం చేశారు.

భక్త జనులతో బంగారమ్మ

మనోహరాబాద్(తూప్రాన్): కాలకంఠి బంగారమ్మ ఆలయ ప్రాంగణం ఆదివారం భక్త జనులతో నిండిపోయింది. పలు గ్రామాలకు చెందిన భక్తులు మండలంలోని కాళ్లకల్ బంగారమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణ పరిసరాల్లో వనభోజనాలు చేశారు. ఆలయం వద్ద అర్చకుడు వేణుగోపాల్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

ఎల్లమ్మ ఆలయంలో..

చేగుంట(తూప్రాన్): మండలంలోని కర్నాల్‌పల్లి ఎల్లమ్మను భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.



చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్ బంగారమ్మ ఆలయం వద్ద భక్తులు



చేగుంట(తూప్రాన్): కర్నాల్‌పల్లిలో..



కౌడిపల్లి(నర్సాపూర్): మహ్మద్‌నగర్‌లో డ్రోన్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

కౌడిపల్లి(నర్సాపూర్): కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ శశికళ అన్నారు. ఆదివారం మండలంలోని మహ్మద్‌నగర్, ముత్రాజ్‌పల్లి గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ.. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గ్రామాలు, తండాల్లో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ చేస్తుందని తెలిపారు. అనంతరం ఎస్‌బీఐ మేనేజర్ లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ.. ఎస్‌బీఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు ఆదుకునేందుకు సాగు, ఉపాధికి ముద్ర రుణాలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీఓ పుణ్యదాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు దివ్య మహిపాల్‌రెడ్డి, సంజీవ్, ఉపసర్పంచ్ వెంకటేశం, ఎంపీటీసీ ప్రవీన్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులకు కేంద్ర పథకాలు అందాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): అర్హులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందించడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యమని ఆయా శాఖల అధికారులు అన్నారు. ఆదివారం మండలంలోని సోమక్కపేట్, శీలాంపల్లి గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు కేంద్రం అందిస్తున్న ఆయుష్మాన్ భారత్, ముద్ర రుణాలు, ఈజీఎస్, తదితర పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు స్రవంతి, కవితరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నరేశ్, భూమేశ్‌లు, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, అంగన్‌వాడీ టీచర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



సోమక్కపేట్‌లో ..



సీతారాం తండాలో..

కొల్చారం(నర్సాపూర్): వికసిత్ భారత సంకల్ప యాత్రలో భాగంగా ఆదివారం మండలంలోని సీతారం తండా, తుక్కాపూర్ గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం గడిపేందుకు ప్రభుత్వం ద్వారా చేపడుతున్న పథకాలపై ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రజలకు వివరించారు. ఈ సదస్సులో సర్పంచ్‌లు శ్రీనివాస్ నాయక్, మాధవి, కార్యదర్శి స్వాతిప్రియ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేజ్‌వీల్స్‌తో ధ్వంసమవుతున్న రోడ్లు



కేజ్‌వీల్స్‌తో రోడ్డుపై వెళ్తున్న ట్రాక్టర్

- రాత్రి వేళల్లో ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

హవేళీఘణాపూర్(మెదక్): కేజ్‌వీల్స్‌తో రోడ్లు ధ్వంసమవుతున్నాయి. మెదక్, హవేళీఘణాపూర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రోడ్లన్నీ గుంతలమయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. రోడ్లపై కేజీవీల్స్‌ను తిరగకుండా ట్రాక్టర్ యజమానులకు అవగాహన కల్పించి రోడ్లను కాపాడాలని ప్రజాప్రతినిధులను ప్రజలు కోరుతున్నారు.



కేజ్‌వీల్స్ తిరుగడంతో పాడైపోయిన రోడ్డు

ఆలయంలో హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న భక్తులు

రామాయంపేట(మెదక్): రామాయంపేటలోని వేంకటేశ్వర ఆలయంలో ఆదివారం హుండీ లెక్కించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారికి వేసిన రూపాయల దండకు సంబంధించి రూ. లక్షా 20 వేలు, హుండీలో రూ. 34,850 వచ్చాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నిత్యావసర సరుకుల అందజేత



సరుకులు అందజేస్తున్న విద్యార్థులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని మగ్దుంపూర్‌లోని బేతాని అనాథ ఆశ్రమానికి విద్యార్థులు ఆదివారం నిత్యావసర సరుకులు అందజేశారు. మేడ్చల్ సీఎంఆర్ టెక్నికల్ ఈసీఈ విద్యార్థులు అనాథ ఆశ్రమాన్ని సందర్శించి నిత్యావసర సరుకులతో పాటు, దుస్తులు, ఎల్ఈడీ లైట్లు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

రహదారి పక్కన భారీ గుంతలు

ప్రమాదాలు జరుగుతున్నా.. స్పందించరా?

చిన్నశంకరంపేట(మెదక్): ప్రధాన రహదారిపై ఎక్కడ పడితే అక్కడ గుంతలు తీసి వదిలేస్తున్నారు. దీంతో అవి ప్రమాదకరంగా మారుతున్నాయి. మండలంలోని మడూర్ గ్రామంలో పాఠశాలకు ఎదురుగా ప్రైవేట్ టెలికాం సంస్థ నిర్వాహకులు కేబుల్ వేసేందుకు రహదారికి అనుకొని పెద్ద కాల్వలు, గుంతలు తీస్తున్నారు. ఇలా తీసిన గుంతలను వెంటనే పూడ్చకపోవడంతో రాత్రి సమయంలో వచ్చే ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మడూర్ వద్ద తీసిన గుంతలో వరుసగా శాలిపేట గ్రామానికి చెందిన వ్యాపారితో పాటు ఇద్దరు ద్విచక్ర వహనదారులు ప్రమదానికి గురయ్యారు. ఈ విషయంపై ఆర్అండ్‌బీ అధికారులను ప్రశ్నిస్తే తామేలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. ప్రమదాలకు కారణమైన టెలికాం సంస్థ నిర్వాహకులపై పోలీస్‌లకు ఫిర్యాదు అందించనున్నట్లు మడూర్ ఎంపీటీసీ బండారు స్వామి తెలిపారు.



మడూర్ గ్రామశివారులో రహదారి పక్కన తీసిన గుంతలు

29న చిత్తారమ్మ ఆలయ వార్షికోత్సవం

నర్సాపూర్‌రూరల్: మండలంలోని బ్రాహ్మణపల్లిలోని చిత్తారమ్మ ఆలయ వార్షికోత్సవం ఈనెల 29న నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఈనెల 27 నుంచి 29 వరకు ఉత్సవాలు, ప్రత్యేక పూజలు, అగ్ని గుండాలు, బండ్ల ఊరేగింపు, బోనాలు, ఒగ్గుకథ ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

కొనసాగుతున్న స్వచ్ఛభారత్



మల్కాపూర్‌లో చెత్తను తొలగిస్తున్న గ్రామస్తులు

తూప్రాన్: మండలంలోని మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో ప్రతీ ఆదివారం నిర్వహించే స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గ్రామ సమీపంలోని మినీ పార్కులో చేపట్టారు. ఇటీవల మినీ పార్కు సమీపంలో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటుతో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని చీపుర్లతో ఊడ్చి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ.. ప్రతీ ఆదివారం క్రమం తప్పకుండా గ్రామంలో స్వచ్ఛభారత్ చేపడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నామన్నారు. ఇప్పటివరకు 394 వారాలుగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



మనోహరాబాద్(తూప్రాన్): కూచారంలో..

గ్రామాల్లో స్వచ్ఛతే లక్ష్యం

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో 296వ వారం స్వచ్ఛభారత్ చేపట్టి 1వ వార్డులో వీధులను శుభ్రం చేశారు. వీధుల్లో పేరుకపోయిన పిచ్చిమొక్కలు, గడ్డిని శుభ్రం చేశారు. ప్లాస్టిక్, చెత్త చెదారాన్ని తొలగించి డంప్ యార్డ్‌కు తరలించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చేగుంట(తూప్రాన్): మండలంలోని వడియారం ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో చేగుంట ఉన్నత పాఠశాలలో 1994 – 95లో చదివిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం కలిశారు. ప్రస్తుతం వారు చేస్తున్న పనులను తెలుసు అందుబాటులో ఉన్న గురువులకు సన్మానించారు. ఈ ర్యక్రమంలో నిర్వాహకులు సురేశ్, గారావు, రాధ, షకీల్, లీలాద్రి, కృష్ణకుమార్, శ్రీకాంత్, నాగరాజు, సంతోష్, సురేశ్‌విష్ణు తదితరులు పాల్గొన్నారు.



గురువులతో పూర్వ విద్యార్థులు

సంక్షిప్త వార్తలు

◆ వ్యక్తి అదృశ్యం



సూరారం రాజు

తూప్రాన్: ఇంటి నుంచి వెళ్లిన భర్త తిరిగి ఇంటికి రాలేదని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన పట్టణ కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ శివానందం తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని శివాజీ నగర్‌లో నివాసం ఉంటున్న సూరారం రాజు(35) అనే వ్యక్తి ఆదివారం ఉదయం షేవింగ్ చేసుకుని వస్తానని ఇంటి నుంచి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని భార్య రజిత ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. తన భర్త ఫోన్ స్విచ్ ఆఫ్‌గా ఉందని, దీంతో బంధువులు, స్నేహితుల వద్ద ఆచూకీ కోసం ఆరా తీసిన ఎలాంటి సమాచారం లభించలేదన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

◆ ఆర్యవైశ్య నూతన కార్యవర్గం



రామాయంపేట(మెదక్): ఆర్యవైశ్య మహాసభ రామాయంపేట శాఖ ఎన్నికలు ఆదివారం లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం ఆవరణలో జరిగాయి. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పబ్బ సత్యనారాయణ, కార్యదర్శిగా రమేశ్, కోశాధికారిగా గుండు సత్యనారాయణ, పీఆర్ఓలుగా కాసం రాజు, ఆంజనేయులును ఎన్నుకున్నారు. మహిళా సంఘం అధ్యక్షురాలుగా శ్రీవాణి, ప్రధాన కార్యదర్శిగా లావణ్య, కోశాధికారులుగా శ్యామల, మౌనిక ఎన్నికయ్యారు. అలాగే వాసవీ మాత దేవాలయం అధ్యక్షుడిగా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా అశోక్, కోశాధికారిగా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా ముత్యం పుండరీకం వ్యవహరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కాముని శంకరయ్య, మురికి రవీందర్, తోట కిరణ్, కొవ్వూరి లక్ష్మణ్, చంద్రశేఖర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

◆ బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

పాపన్నపేట(మెదక్): ఇటీవల మరణించిన వ్యక్తుల కుటుంబీకులకు ఆదివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తరపున కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సాయం చేశారు. పాపన్నపేటకు చెందిన దూదేకుల ముస్తాఫా, మామిళ్ల దుర్గమ్మలు ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తన కార్యకర్తల ద్వారా ఒక్కొక్కరికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు ప్రశాంత్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు ఉన్నారు.



శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన గుర్రాల ప్రశాంత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా ఆర్థికసాయం అందజేశారు. ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింత స్వామి, అంజాగౌడ్, శివకుమార్, వెంకటేష్, నాగరాజు ఉన్నారు.

◆ వేంకటేశ్వర ఆలయంలో మహాపడిపూజ

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంట వేంకటేశ్వర ఆలయంలో అయ్యప్ప మహాపడిపూజను గురుస్వామి గోలిమహేశ్ నిర్వహించారు. అయ్యప్ప మాలను ధరించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మహా పడిపూజ నిర్వహిస్తున్నట్లు మహేశ్ తెలిపారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, చిన్నశంకరంపేట, నార్సింగి, తూప్రాన్, రామాయంపేట మండలాల అయ్యప్పస్వాములు భక్తులు పాల్గొన్నారు.

